జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

సోమవారం, మే 11, 2026 పేజీలు :3





## జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


– పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్



2 లో




## జూన్ 9 వరకు కొనసాగనున్న హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సస్ నమోదు



జనాభా లెక్కల్లో కీలకమైన గృహగణనకు రంగం సిద్ధమైంది. నేటి నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు గృహగణనకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. గృహగణన తర్వాత 2027, ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో కీలకమైన జనగణనప్రక్రియకొనసాగుతుంది.నేటినుంచి మొదలయ్యే హౌస్ లిస్టింగ్, హౌజ్ సెనట?స్సకు అధికార యంత్రాంగం సన్నాహాలు పూర్తిచేసింది. ఈ దఫా గతంలో ఎన్నడూ లేని విధంగా స్వీయగణనకు అవకాశం కల్పించి ఏప్రిల్ 26 నుంచి మే 10వరకు అవకాశం కల్పించారు. నేటి నుంచి నిర్వహించే ఇళ్ల గణన నిమిత్తం ఇప్పటికే ఎంపిక చేసిన ఎన్యూమరేటర్లకు జిల్లాలో శిక్షణ సైతం ముగిసింది. గత పదహారేళ్ల క్రితం 2011లో చేసిన జనగణనను పూర్తిగా మాన్యువల్ పద్ధతులలో నిర్వహించగా, ఈదఫా డిజిటల్ మోడ్‌లో ట్యాబ్‌లను వినియోగించి

## జనగణనలో బీసీలకు ప్రత్యేక కాలమ్ కల్పించాలి

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి : మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్



2 లో




వేసవికాలంలో భగభగమనే ఎండలతో పాటు నోరూరించే మామిడి రుచులు కూడా వారెవ్వా అనిపిస్తాయి. ఇంట్లోని కుటుంబ సభ్యులందరూ నిల్వ మామిడి పచ్చళ్ల తయారీ బిజీబిజీగా ఉన్నారు.

- మార్కెట్‌లో మామిడి కాయల అమ్మకాల జోరు
- జిల్లాలో ఇంటిల్లిపాది బిజీబిజీ
- నిల్వ పచ్చళ్లపైనా యుద్ధ ప్రభావం
- ఘాటెక్కిన కారం.. నూనెల ధర సలసల

# జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మహబూబ్‌నగర్, మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన జర్నలిస్ట్ మొలకలపల్లి గోపాల్ మహారాజ్ జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ మహారాజ్‌కు శాలువా, పూలమాలలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రజలతో మమేకమై అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేద ప్రజల అభ్యున్నతికే కట్టుబడి ఉంటుందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు బండి విజయ్ కుమార్, ఎండి రఫీ, పసుపుల శ్రీనివాస్, ఏముల నరసింహ తదితరులు జర్నలిస్టుల సమస్యలపై సంజీవ్ ముదిరాజ్‌తో చర్చించారు.
జన్మదిన సన్మాన కార్యక్రమంలో టిడబ్ల్యుజేఎఫ్ ఫౌండర్ నేత రాష్ట్ర కో-కన్వీనర్ డా. బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు ఎండి రఫీ, జాతీయ కమిటీ సభ్యులు ఎండి మోయజ్, శ్యాముల్ సుందర్ చారి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా విభాగం కార్యదర్శి లింగగల్ల నరసింహ, కాంగ్రెస్ నాయకుడు చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో బీసీలకు ప్రత్యేక కాలమ్

# కల్పించాలి

హైదరాబాద్, మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనగణనలో బీసీ కులగణనను మొదటి విడతలోనే చేపట్టాలని మాజీ మంత్రి విరసనోళ్ల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్న నేపథ్యంలో హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, ఆర్థిక రంగాలలో జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే బీసీల ఖచ్చితమైన జనాభా లెక్కలు అవసరమని అన్నారు. ప్రస్తుతం జనగణనలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కాలమ్‌లు ఉన్నట్లే, 34వ కాలమ్‌ను ఏర్పాటు చేసి బీసీ కుటుంబాలను కూడా లెక్కించాలని డిమాండ్ చేశారు.దేశంలో 80 కోట్లకు పైగా ఉన్న బీసీ జనాభా వల్లే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు సార్లు అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు మరోసారి బీసీలకు హామీలు ఇస్తూ మభ్యపెడుతున్నారని విమర్శించారు. బీసీల ఖచ్చితమైన లెక్కలు లేకపోవడంతో అనేక రాష్ట్రాల్లో రిజర్వేషన్లు కోర్టుల్లో నిలబడలేదని గుర్తు చేశారు. బీసీలు దేశంలోనే అత్యధికంగా నష్టపోతున్న వర్గమని, వారి సంఖ్య, ఆర్థిక స్థితి, జీవన ప్రమాణాలు తెలుసుకుంటేనే సమస్యల పరిష్కారానికి సరైన విధానాలు అమలు చేయగలమన్నారు. ప్రధానమంత్రి సభా వేదికపై నుంచే బీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.
అదేవిధంగా గతంలో మహబూబ్‌నగర్ సభలో ఇచ్చిన హామీ ప్రకారం పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు జాతీయ హోదా కల్పించాలని కోరారు. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు విషయంలో వివక్ష చూపకుండా, స్థల సమస్యలను పరిష్కరించి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వి. శ్రీనివాస్ గౌడ్ కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఇండియా--పాకిస్తాన్ విభజనతో పోల్చిన తేజస్వి సూర్య వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్ గౌడ్, మణిమంజరి పాల్గొన్నారు.

# మామిడి ఘుమఘుమలు

గ్రామాల్లో మామిడికాయ పచ్చడి ఘుమఘుమల వాసనలే వస్తున్నాయి. ఈసారి పశ్చిమాసియా దేశాల్లో ఏర్పడ్డ యుద్ధం తెలుగింటి నిల్వ పచ్చళ్లపై కూడా పడింది. పచ్చళ్లకు అవసరమయ్యే సరుకుల ధరలు పెరిగి సామాన్యులకు ఇబ్బందిగా మారింది. పచ్చళ్లకు ఉపయోగించే కారం ఘాటుకు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే.. నూనెల ధరలు సలసల కాగుతున్నాయి. ధరల ప్రభావం ఉన్న నిల్వ పచ్చడి ప్రతి సంవత్సరం 5 కిలోల వరకు చేసుకునే వారు కొంతమేరకు తగ్గించుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా
వేసవికాలంలో భగభగమనే ఎండలతో పాటు నోరూరించే మామిడి రుచులు కూడా వారెవ్వా అనిపిస్తాయి. ఇంట్లోని కుటుంబ సభ్యులందరూ నిల్వ మామిడి పచ్చళ్ల తయారీ బిజీబిజీగా మారిపోతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు మండలాలు, గ్రామాల్లో మామిడికాయ పచ్చడి ఘుమఘుమల వాసనలే వస్తున్నాయి. ఈసారి పశ్చిమాసియా దేశాల్లో ఏర్పడ్డ యుద్ధం తెలుగింటి నిల్వ పచ్చళ్లపై కూడా పడింది. పచ్చళ్లకు అవసరమయ్యే సరుకుల ధరలు పెరిగి సామాన్యులకు ఇబ్బందిగా మారింది. పచ్చళ్లకు ఉపయోగించే కారం ఘాటుకు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే.. నూనెల ధరలు సలసల కాగుతున్నాయి. ధరల ప్రభావం ఉన్న నిల్వ పచ్చడి ప్రతి సంవత్సరం 5 కిలోల వరకు చేసుకునే వారు కొంతమేరకు తగ్గించుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మార్కెట్‌లో చిన్నసైజు పచ్చడి మామిడికాయనే రూ.10 వరకు ధర పలుకుతోంది. పోరుసు పచ్చడికి ఉపయోగించే కాయల ధర రూ.15 నుంచి రూ 20 వరకు ఉన్నాయి. మంచి బ్రాండెడ్ పల్లి నూనె లీటర్ ప్యాకెట్ రూ.180, నువ్వుల నూనె కిలో రూ.520, పచ్చళ్లకు వాడే కారం రూ.800 వరకు ధర పలుకుతోంది. మెంతిపొడి కిలో రూ 100, ఆవాలు కిలో రూ 110, జీలకర్ర కిలో రూ 320 ధరలు పలుకుతున్నాయి. కానీ జిల్లాలో ప్రతి ఇంటిలోనూ పచ్చళ్ల ఆచార వ్యవహారాల పరంపర మాత్రం కొనసాగుతూనే ఉంది. జిల్లా కేంద్రంలోని మార్కెట్‌తో పాటు మండలాల్లోని మామిడి కాయల అమ్మకాలు సందడిగా మాకింది. మామిడి కాయలను ముక్కలు చేయించుకోవడం అందుకు కావాల్సిన సరుకుల కొనుగోళ్లతో మార్కెట్ కళకళాడుతున్న నిల్వ పచ్చడికి కావాల్సిన సరుకుల ధరలు చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
మామిడి పచ్చడితో ఆరోగ్యం...
పచ్చళ్లకు ప్రాంతాల వారీగా రకరకాల పేర్లు ఉన్నా మామిడికాయ పచ్చడి అంటే అందరికి నోరూరుతుంది. ఆవకాయ పచ్చడి రుచిచూస్తే ఎవరికైనా నాలుక జివ్వుమంటుంది. భోజనం చేసే సమయంలో అంచుకు మామిడి తొక్కు ఉంటే ఆ రుచే వేరుగా ఉంటుంది. మామికాయ పచ్చడిపై కొన్ని అపోహలు ఉన్నా ఆరోగ్యానికి ఎంతో మంచిది రోజు తగిన మోతాదులో పచ్చడి తింటే జీర్ణశక్తి పెంచడమే కాకుండా మనిషి చలాకీగా ఉంటాడని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఆవాలు లేకుండా మామిడి పచ్చడి ఉండదు. ఆవాలు జీర్ణశక్తిని పెంచుతాయి. వర్షాకాలం, చలికాలం వేడిని కలిగిస్తుంది. జలుబు రాకుండా చేస్తుంది. శరీరంలోని నీరసాన్ని పోగొట్టి ఆకలిని పుట్టిస్తుంది. మెంతులు ఆవకాయలో కలపడం వల్ల శరీరానికి చలువ చేయడంతో పాటు మెంతులు మధుమేహ వ్యాధిని కూడా నివారిస్తుంది. మామిడికాయలో 37 కేలరీల శక్తి, విటమిన్‌లలో ఏ, సీతో పాటు సోడియం అధికంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ ఉండదు కాబట్టి ఆరోగ్యానికి ఎలాంటి హానీ కలుగదు. ఒక కప్పు మామిడి పచ్చడిలో కొవ్వు 9 గ్రాములు, కార్బోహైడ్రేడ్ 3 గ్రాములు, క్యాలుషం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.
జిల్లా నుంచి విదేశాల్లో ఉన్న తమ కుటుంబ సభ్యులకు కూడా మామిడి పచ్చడిని తయారుచేసి పంపిస్తుంటారు. భోజన ప్రియులకు పచ్చడి లేకుంటే వెలితిగా అనిపిస్తుండగా, ఇక విదేశాల్లో ఉన్న వారు ఎంతో ఇష్టాన్ని కనబరుస్తున్నారు. విదేశాలకు పంపించడానికి ప్రత్యేకంగా పచ్చడి తయారుచేసి ఇచ్చేవారికి కూడా ఈ సీజన్‌లో ఉపాధి లభిస్తుంది.
మామిడి పచ్చడి తయారీ ఇలా...
పచ్చళ్లలో అగ్రస్థానంలో ఉండేది మామిడి. వేసవికాలంలో ఎవరి ఇంట్లోనైనా మామిడి పచ్చడి ఘుమఘుమలు.. ముక్కలు కొట్టిన కాయలు ఊరబెడుతూ.. ఊరిన తర్వాత వాటిలో ఎల్లిపాయలు, ఆవాలు వేసి పోప్ పెడుతుంటే వచ్చే వాసనే నోరూరిస్తుంది. మార్కెట్‌లో మంచి రకంగా ఉండే మామిడికాయలను తీసుకొని వాటిని ముక్కలుగా చేసుకుంటారు. సరైన మోతాదులో ఉప్పు, కారం, ఆవాల పొడి, జీలకర్ర, మెంతుల పొడిలు కలిపి ముక్కలకు పట్టించి ఊరబెడుతారు. తర్వాత వాటికి పోపు పెడతారు.

## పి.యం.శ్రీ జెడ్పీహెచ్‌ఎస్ మల్దకల్‌లో 15 రోజుల ఉచిత వేసవి శిబిరం

**మల్దకల్ మే 10 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-మల్దకల్‌లో తేది 11/05/2026 నుండి 25/05/2026 వరకు 15 రోజుల పాటు ఉచిత వేసవి శిబిరం నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు జి. సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణితం,ఆంగ్లం,క్రీడలు,యోగ తదితర అంశాలలో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.మల్దకల్ గ్రామానికి చెందిన 6వ,తరగతి నుండి 9వ,తరగతి వరకు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,వారి తల్లిదండ్రులు పిల్లలను నమోదు చేయించాలని కోరారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న మొదటి 100 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.అదేవిధంగా శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు 15 రోజులపాటు అల్పాహారం కూడా ఉచితంగా అందించబడుతుందని ప్రధానోపాధ్యాయులు వెల్లడించారు.

# నేటి నుంచి గృహగణన

అందులో గణనల వివరాలు నమోదు చేయనుండడం ఈ జనాభా లెక్కల ప్రత్యేకతగా చెబుతున్నారు.జనగణనలో ఈదఫా స్వీయగణనకు అవకాశమివ్వడంతో జిల్లాలో ఏప్రిల్ 26నుంచి మే 10 వరకు ప్రభుత్వ ఉద్యోగులు, విద్యావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జిల్లాలో ఈ నెల 10వ తేదీ సాయంత్రం వరకు చాలా మంది తమ ఇళ్ల వివరాలను వెబ్‌పోర్టల్‌లో స్వీయగణన ద్వారా నమోదు చే సుకున్నారు. ఈ నెల 10వ తేదీ అర్ధరాత్రి వరకు నమోదుకు అవకాశం ఉండడంతో ఈ సంఖ్య మరికొంత పెరిగే అవకాశముంది. స్వీయగణన చేసుకున్నవారికి వారి మెయిల్‌కు వచ్చిన ఈఎ?సఐడీ (సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ)ని భద్రపరుచుకోవాలి. నేటినుంచి గృహగణనకు వచ్చే ఎన్యూమరేటర్లకు ఈ ఐడీని తెలియజేస్తే వారు దాని ప్రకారం ఆ గృహ వివరాలను నమోదు చేసి ధృవీకరిస్తారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ లేక అధికారులు నమోదుకు వచ్చినప్పుడు ఇచ్చే ఫోన్‌నెంబరే జనగణన పూర్తయ్యే వరకూ వినియోగించాలి.
ఈ సందర్భంగా మొత్తం 33 రకాల అంశాలపై వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేయాల్సి ఉంటుంది. గృహగణనకు వచ్చిన వారికి అన్ని వివరాలను తెలియజేయాలని అధికారులు కోరుతున్నారు. ఇంటి వివరాల చాప్టర్ కింద ఇంటి నెంబరు మొదలుకొని ఇళ్ల తీరు, ఇంటి స్థితి, ఇంట్లో ఉండే కుటుంబాల వివరాలు, ఇంట్లో నివసించే వ్యక్తుల వివరాలు, సామాజికవర్గం, వైవాహిక స్థితి తదితర వివరాలన్నింటినీ నమోదు చేస్తారు. రెండో చాప్టర్‌లో ఇంటివద్ద ఉన్న సౌకర్యాల వివరాలను నమోదు చేస్తారు. ఇందులో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్డి, మురుగు నీటి వ్యవస్థ, బాత్‌రూంలు, వంటగది, వంట చేసే ఇంధనం, తదితర వివరాలను నమోదు చేస్తారు. మూడో చాప్టర్‌లో డిజిటల్ యాక్సెస్ వివరాల కింద రేడియో, టీవీ, ఇంటర్నెట్, ల్యాప్‌టాప్, కంప్యూటర్, ఫోన్ల వివరాలు, సైకిల్, మోటార్‌సైకిల్, మోపెడ్, కార్లు, జీపులు, వ్యాన్ల వివరాలు నమోదుచేస్తారు. చివరగా ఇతర వివరాల కింద కుటుంబ సభ్యులు ప్రధానంగా తినే ఆహారానికి సంబంధించిన ధాన్యం వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. వీటితోపాటు ఇంటిపెద్ద మొబైల్ నెంబర్‌ను నమోదు చేస్తారు. ఈ మొబైల్ నెంబర్ జనగణన పూర్తయ్యే వరకూ అదే నెంబర్‌ని వినియోగించాల్సి ఉంటుంది.



# అనుమతులు లేకుండా ఆవుల తరలింపు

## -ఇద్దరిపై కేసు నమోదు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 10:
జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని ఎర్రవల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం 10-05-2026 తేదీన తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో బక్రీద్ పండుగ సందర్భంగా ఎర్రవల్లి చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో బీచుపల్లి వైపు నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న ఏపీ 21 ఏటి 2150 నంబరు గల బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలలో వాహనంలో నాలుగు ఆవులను తాళ్లతో కట్టేసి,కనీస మేత,నీరు వంటి వసతులు లేకుండా ఇరుకుగా బంధించి తరలిస్తున్నట్లు గుర్తించారు.పశువులను తరలించడానికి అవసరమైన పశువైద్య ధృవీకరణ పత్రాలు ఉన్నాయా అని డ్రైవర్‌ను ప్రశ్నించగా ఎలాంటి పత్రాలు చూపించలేకపోయాడు.
విచారణలో డ్రైవర్ తన పేరు షేక్ అఫ్సర్ (27), కర్నూల్ నివాసి అని తెలిపాడు.పశువుల యజమాని అబ్దుల్ రహ్మాన్ అని,అతడు కూడా వాహనంలో ఉన్నట్లు పేర్కొన్నాడు. అనంతరం అబ్దుల్ రహ్మాన్‌ను విచారించగా, కంచిరావుపల్లిలో ఆవులను కొనుగోలు చేసి అనంతపూర్ సంతలో అమ్మేందుకు తరలిస్తున్నానని,ఒకే వాహనంలో ఇరుకుగా తీసుకెళ్తే రవాణా ఖర్చులు తగ్గుతాయని తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.దీంతో పశువులపై హింసకు పాల్పడుతూ,ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని,డ్రైవర్‌ను, పశువుల యజమానిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఎర్రవల్లి చెక్‌పోస్ట్ ఇంచార్జ్ కుర్వ రాణి డబ్ల్యూఎస్ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇటిక్యాల ఎస్ఐ కె.రవి తెలిపారు.

## పుదూర్ గ్రామంలో తొలి డాక్టర్‌గా నిలిచిన ప్రత్యూషకు ఘన సన్మానం






గద్వాల (ప్రజా జ్యోతి) మే 10:
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన బి. అయ్యన్న అక్కమ్మ ల కుమార్తె బి.ప్రత్యూష.ఈ నెల పాస్ట్ తేదీన ఎం.బి.బి.ఎస్.విద్యను విజయవంతంగా పూర్తి చేసి పట్టా అందుకోవడంతో గ్రామంలోఆనందోత్సాహాలు నెలకొన్నాయి.గ్రామ చరిత్రలోనే తొలి డాక్టర్‌గా నిలిచిన ప్రత్యూషను గ్రామస్తులు ఆదివారం చర్చిలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,యువత, ప్రజాప్రతినిధులు కలిసి ప్రత్యూషకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.పూడూర్ గ్రామం నుంచి కష్టపడి చదివి వైద్యురాలిగా ఎదగడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.ప్రత్యూష విజయంతో గ్రామ యువతలో విద్యాపట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువులమార్గదర్శకత్వంతోనే ఈ విజయాన్ని సాధించానని ప్రత్యూష తెలిపారు.భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఆమె తెలిపింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి




మహబూబాద్, మే 10 ( ప్రజా జ్యోతి ) :
మహబూబాద్ మండలం నంచర్ల గేట్‌లోని పల్లవి ఆడిటోరియంలో మహబూబాద్, గండీడ్ మండలాల అంగన్వాడీ టీచర్లకు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్ల ద్వారా అంగన్వాడీ సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. చిన్నారుల సంక్షేమం, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సేవలు, పోషకాహార సమాచారాన్ని సమర్థవంతంగా అందించడంలో ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే వారధిలా పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ ఫోన్లతో సేవలు మరింత సులభతరం అవుతాయని అంగన్వాడీ టీచర్లు తెలిపారు. స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.ఎం. నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, గండీడ్ మండల అధ్యక్షుడు ఏ. జీతేందర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు పి. నరసింహారావు, సీడీపీఓ రాధిక, మహబూబాద్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు జే. రాంలాల్, గండీడ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భగవంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జి. లక్ష్మి నారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారం రోజుల విద్యా వారోత్సవాలు



మల్దకల్ మే 10(ప్రజా జ్యోతి):ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్లులో రేపటి నుండి ఏడు రోజులపాటు విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం అందించిన ఐ ఎఫ్ పి ఎస్,ఐడిపిఎస్ తదితర డిజిటల్ బోర్డులను జిల్లా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధుల చేత ప్రారంభించనున్నట్లు తెలిపారు.అలాగే ఫెయిల్ అయిన,వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు.అదేవిధంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్,హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమాలు,ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు,చివరి రోజు "విద్య విజయోత్సవం"కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలను విద్యార్థులు,అధ్యాపకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారుల సహకారంతో విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ కోరారు.

## గద్వాల స్టేషన్ లో రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి



గద్వాల (ప్రజా జ్యోతి) మే 10:
గద్వాల రైల్వే స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో గుర్తుతెలియని మగ మనిషి శవం రైల్వే ట్రాక్ పై పడడంతో గుర్తించినట్లు తెలిపారు.చనిపోయిన వ్యక్తి వయస్సు అందాజ 75-80 సంవత్సరాలు గల వ్యక్తి గుర్తు తెలియని రైలులో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాతు గద్వాల రైల్వే స్టేషన్లో రైలు నుండి జారి పడడంతో చనిపోయాడు నడుము వరకు తెగిపోయి రెండు భాగాలుగా అయింది. ఇతని వద్ద షాద్ నగర్ నుండి తిరుపతి వరకు 08.05.2026 తేది1936 గంటలకు ఒక ట్రైన్ టికెట్ మరియు తేది 09.05.2026 రోజున 1130 గంటలకు గద్వాల నుండి కర్నూలుకు తీసుకున్న ట్రైన్ టికెట్ కలవు సంఘటన స్థలంలో అతని చేతి కర్ర మరియు చెప్పులు కలవు ఇంటిపైన ముదురు గ్రే కలర్ కోటు లేత నీలి రంగులో పైజమా,వైట్ కాలర్ లుంగి మరియు లేత నీలి రంగు మరియు నలుపు రంగుల షార్ట్ ధరించి ఉన్నాడు మృతదేహం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగింది.గుర్తుపట్టినవారు సమాచారం ఇవ్వాలని హెడ్ కానిస్టేబుల్ అశోక్ తెలిపారు.ఈ నెంబర్ కి ఫోను చేయగలరు 8341252529.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్ మహారాజ్ జన్మదిన వేడుకలు



మహబూబ్‌నగర్, మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
ఎం. గోపాల్ మహారాజ్ జన్మదిన సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆర్ ఠ బి గెస్ట్ హౌస్‌లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై గోపాల్ మహారాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ స్టేట్ కో-కన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల ఐక్యత, పాత్రికేయుల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రఫీ, ఏముల నర్సిములు, మొయిజ్, పసుపుల శ్రీను, శ్యామ్యూల్ సుందర్ చారి, లింగాల్ల నర్సిములు, రవీంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మే 11 నుంచి విద్యా వారోత్సవాలు



మహబూబ్‌నగర్, మే 10 (ప్రజా జ్యోతి బ్యూరో ) :
స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల లో మే 11 నుంచి 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అమీన ముంతాజ్ జహాన్ తెలిపారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వారం రోజుల పాటు వివిధ విద్యా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా మే 11న కళాశాల స్థాయి మౌలిక సదుపాయాల శంకుస్థాపన, మే 12న జిల్లా స్థాయి విద్యార్థుల విద్యా సహాయం, శ్రేయస్సు కార్యక్రమాలు, మే 13న నియోజకవర్గ స్థాయి విద్యా సహాయ సదస్సు నిర్వహించనున్నారు. అలాగే మే 14న కళాశాల స్థాయి మెగా పేరెంట్-టీచర్ మీటింగ్, మే 15న "మన గ్రంథాలయ జ్ఞానోత్సవం", మే 16న జిల్లా స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన, ఆవిష్కరణ కార్యక్రమాలు, మే 17న జిల్లా స్థాయి ఇన్‌స్టిట్యూషనల్ ఎక్సలెన్స్, రికగ్నిషన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థినులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాల్లో పాల్గొనాలని కళాశాల యాజమాన్యం కోరింది.